TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 31 | మంగళవారం 23-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు.. నళినిని కలిసిన కలెక్టర్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్పీ నళినిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం కలిశారు. తెలంగాణ ప్రభుత్వం నళినికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉందనే విషయాన్ని వివరించారు కలెక్టర్. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన సందేశాన్ని నళినికి తెలిపారు కలెక్టర్ హనుమంతరావు. నళినిని కలెక్టర్ కలవడానికి ముందు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'నాకు సీఎం రేవంత్‌రెడ్డి ఆశ కల్పించారు. నా 16 పేజీల లేఖను చెత్తబుట్టలో వేశారు. తెలంగాణ డీజీపీని సీఎం రేవంత్‌రెడ్డి కలవమన్నారని చెబితే.. నేను వెళ్లి కలిశాను. నాకు రావాల్సింది ఇవ్వమన్నాను.. కానీ భిక్ష అడగలేదు. 2011లో ప్రజల గురించి ఆలోచించి జై తెలంగాణ అని ఉద్యోగానికి రాజీనామా చేశాను. ఆ తర్వాత నన్ను సస్పెండ్ చేశారు. నాకు రావాల్సింది ఇవ్వడానికి ఇన్నేళ్లుగా నేను ఎదురుచూడాల్సి వచ్చింది' అని ఆవేదన వ్యక్తం చేశారు నళిని.

## జీఎస్టీ సంస్కరణలు భారత జీడీపీని 0.8శాతం పెంచగలవు

### కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 : కొత్తగా తెచ్చిన వస్తు, సేవల పన్ను సంస్కరణలు మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని కేంద్ర చమురు, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పారు. ఇది మన స్థూల దేశీయోత్పత్తిని 0.8 శాతం వరకు పెంచగలవని ఆయన వెల్లడించారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. సరళీకరణ, సమర్థవంతమైన అమలు ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించవచ్చని పూరి అభిప్రాయపడ్డారు. సంస్కరణలు వ్యాపారాలకు సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా, పన్ను విధానంలో పారదర్శకతను మెరుగుపరుస్తాయని తెలిపారు. ఇది పెట్టుబడులను ఆకర్షించడంలో, ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా, విధానంలో సమన్వయం, సరళీకరణ ద్వారా చిన్న, మధ్య తరగతి వ్యాపారాలకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని కేంద్రమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన పరిగణించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు హతం



రాయపూర్: మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్‌లో మరోసారి భద్రతా బలగాలు పైచేయి సాధించాయి. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్టు అధికారులు సోమవారం నాడు తెలిపారు. వీరిని మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులైన రాజు దాదా అలియాస్ కట్టా రామచంద్రారెడ్డి, కోస దాదా అలియాస్ కడారి సత్యనారాయణ రెడ్డిగా గుర్తించారు. వీరిద్దరూ తెలంగాణలోని కరీంనగర్‌కు చెందినవారని నారాయణ్ పూర్ ఎస్పీ రాబిన్‌సన్ గురియా తెలిపారు.భద్రతా బలగాల ఎన్‌కౌంటర్‌లో హతమైన ఇద్దరు నక్సల్ కమాండర్లపై రూ.40 లక్షల చొప్పున రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి ఒక ఏకే-47 రైఫిల్, ఐఎన్‌ఎస్‌ఏఎస్ రైఫిల్, బీజీఎల్ లాంచర్, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, నక్సల్స్ సాహిత్యం, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. మహారాష్ట్ర సరిహద్దుల్లోని అభుజ్‌మాద్ అడవుల్లో సోమవారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు అధికారులు చెప్పారు. భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ జరుపుతుండగా కాల్పులు చోటుచేసుకున్నట్టు చెప్పారు. కాగా, ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు చేపట్టిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 249 మంది నక్సలైట్లు హతమయ్యారు. వీరిలో 220 మందిని ఒక్క బస్తర్ డివిజన్‌లోనే బలగాలు మట్టుబెట్టాయి.

## పంజాబ్‌పై దృష్టి పెట్టండి

### నా రీల్స్‌పై కాదు.. కేజ్రీవాల్‌కు సీఎం చురక



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. పంజాబ్‌లో పాలన, ప్రజలపై దృష్టి పెట్టకుండా తన రీల్స్‌పైనే ఆయన ఎక్కువగా దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోందని అన్నారు. సోమవారం నాడు మల్టీ లెవెల్ ఎలక్ట్రిక్ బస్సు డిపో శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రేఖా గుప్తా మాట్లాడినట్టు ఉన్న 14 సెకెండ్ల ఒక వీడియోను అరవింద్ కేజ్రీవాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. 'కాంగ్రెస్ 70 ఏళ్లుగా ఈవీఎం అవకతవకలకు పాల్పడినప్పుడు అంతా బాగానే ఉంది. ఇప్పుడు మేము చేస్తే మాత్రం వారు బాధపడుతున్నారు' అని రేఖా గుప్తా అన్నట్టుగా ఆ వీడియోలో ఉంది. 'సీఎం ఏం మాట్లాడుతున్నారు?' అంటూ కేజ్రీవాల్ తన పోస్ట్‌లో ప్రశ్నించారు.

## రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించండి

### భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

**చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దు**

**భూ సేకరణను పూర్తి చేయడమే కాకుండా పరిహారం తక్షణమే అందేలా చూడాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**తొవ్వ డెస్క్ ,సెప్టెంబర్ 22:** తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని, అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, జాతీయ రహదారుల విభాగం , జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు, సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా, తర్వాత ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణను పూర్తి చేయడమే కాకుండా పరిహారం తక్షణమే అందేలా చూడాలని చెప్పారు.రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాలను నివృత్తి చేస్తున్నప్పటికీ కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలని కోరినప్పుడు, ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. "ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలు రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడొద్దు. సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలి. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండిరటి పనులు ప్రారంభమయ్యేందుకు ఎన్‌హెచ్‌ఏఐ సహకరించాలి. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ అల్కైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలి భారత్ ఫ్యూచర్ సిటీ - అమరావతి - మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం.ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుంది. హైదరాబాద్ - విజయవాడల మధ్య 70 కి.మీ దూరం తగ్గడంతో పాటు సరుకు రవాణాతో దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ, ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఏర్పడుతుంది.ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నాం, బెంగళూర్ - శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ -అమరావతి మధ్య రైలు మార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉండటమే కాకుండా లాభసాటిగా ఉంటుంది. హైదరాబాద్ - శ్రీశైలం మార్గంలో రావిర్యాల - మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు" అని వివరించారు. హైదరాబాద్ - మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్- మంచిర్యాల - నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించాలి.మంచిర్యాల-వరంగల్ -ఖమ్మం - విజయవాడ జాతీయ రహదారి, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, జగిత్యాల - కరీంనగర్), మహబూబ్‌నగర్ - మరికల్ - దియోసుగూర్ రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ఆదేశించారు.ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించారు.

## ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు.. జనతా గ్యారేజ్

**ఆర్ఆర్ఆర్ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది**

**సమస్యల పరిష్కారానికి తెలంగాణ భవన్‌లో న్యాయవాదుల సాయం**

**అల్కైన్‌మెంట్లు మార్చడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని విమర్శ**



**తొవ్వ ,ప్రతినిది .సెప్టెంబర్ 22:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే 'జనతా గ్యారేజ్' అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) అల్కైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అల్కైన్‌మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అల్కైన్‌మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అల్కైన్‌మెంట్‌ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

## సింగరేణి కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

**సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శ**

**మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ**

**శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్**

**బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు**



**తొవ్వ ,డెస్క్ ,సెప్టెంబర్ 22** సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది పోయి, చేదు వార్తతో వారిని తీవ్ర నిరాశకు గురిచేశారని సోమవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సంస్థకు వచ్చిన మొత్తం లాభం రూ. 6,394 కోట్లను కాకుండా, కేవలం రూ. 2,360 కోట్ల నుంచి మాత్రమే బోనస్ లెక్కించడం దారుణమని హరీశ్‌రావు ఆరోపించారు. పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి చూపడం ద్వారా కార్మికులను ప్రభుత్వం వంచిస్తోందని అన్నారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో 50% వాటాకు కోత విధించారని ఆయన గుర్తుచేశారు. కష్టపడి పనిచేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ నికర లాభం నుంచే కార్మికులకు వాటా ఇచ్చామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం లాభంలో మూడో వంతు పక్కనపెట్టి మిగిలిన దానిలో వాటా ఇవ్వడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు.

## పాలస్తీనా దేశం అనేదే ఉండదు

- ఇకపై పాలస్తీనా దేశం ఏర్పాటును అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రకటన
- ప్రధాని నెతన్యాహు కార్యాలయం అధికారికంగా వెల్లడి
- తమ భూభాగంలో ఉగ్రవాద రాజ్యాన్ని ఏర్పాటు చేయనివ్వబోమన్న ఇజ్రాయెల్



**తొవ్వ,అంతర్జాలం ,సెప్టెంబర్ 22:** పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. జోర్డాన్ నదికి పశ్చిమ ప్రాంతంలో పాలస్తీనా దేశం అనేదే ఉండబోదని తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడిరచింది. పాలస్తీనా దేశ ఏర్పాటుకు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం తర్వాత, తమ దేశం మధ్యలో బలవంతంగా ఒక ఉగ్రవాద రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని నెతన్యాహు ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న దేశాలకు ఇది తమ నుంచి స్పష్టమైన సందేశం అని పేర్కొంది. ఈ నెలాఖరులో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు నెతన్యాహు అమెరికా వెళ్లనున్నారు. ఈ పర్యటన నుంచి తిరిగి వచ్చాక దీనిపై పూర్తిస్థాయిలో స్పందిస్తామని, కీలక ప్రకటన ఉంటుందని ప్రధాని కార్యాలయం తెలిపింది. ఆసక్తికరంగా, ఈ పర్యటన సందర్భంగా వైట్‌హౌస్‌కు రావాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి నెతన్యాహుకు ఫోన్ కాల్ ద్వారా ఆహ్వానం అందింది. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశ ఏర్పాటుకు మద్దతుగా తీర్మానం ప్రవేశపెట్టేందుకు పలు దేశాలు ప్రయత్నిస్తున్న సమయంలో ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తున్నట్టు బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా ఇప్పటికే బాహాటంగా ప్రకటించాయి. గత ఏడాది అక్టోబర్‌లో హమాస్ జరిపిన దాడిలో అనేక మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా, 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజాపై భీకర దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

## పేదోళ్ల ఇండ్లు కూల్చడానికే హైడ్రా

**గాజులరామారంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత తీవ్ర ఆగ్రహం**

**మళ్లీ బుల్డోజర్ వస్తే అడ్డుగా నిలబడతానని హెచ్చరిక**

**బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 50 వేల సాయం డిమాండ్ : కల్వకుంట్ల కవిత**



**తొవ్వ డెస్క్ ,సెప్టెంబర్ 22:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఆయన కబ్జా చేశారంటున్న 12 ఎకరాల భూమి సంగతి ఏంటని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గాజులరామారంలో హెచ్‌ఎండీఏ చేపట్టిన కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఆమె, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గాజులరామారంలో పర్యటించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. కూలిపని చేసుకుని బతికే పేదల ఇళ్లను కూల్చడంలో హీరోయిజం ఏముందని హెచ్‌ఎండీఏ అధికారులను నిలదీశారు. "పెద్దవాళ్లు చేసిన ఎకరాల కొద్దీ కబ్జాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? ముందు అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి" అని ఆమె డిమాండ్ చేశారు. పండుగ సమయంలో పేదల జీవితాలతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆదివారం రోజున ఇళ్లు కూల్చడం అమానుషమని మండిపడ్డారు. కూల్చివేతలకు గురైన బాధితులకు ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, తక్షణ సాయంగా రూ. 50 వేలు అందించాలని కవిత డిమాండ్ చేశారు. వచ్చే నెల 6వ తేదీలోగా బాధితులకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. "మళ్లీ ఇక్కడికి బుల్డోజర్ వస్తే, దానికి అడ్డుగా నిలబడే మొదటి వ్యక్తిని నేనే అవుతా" అని ఆమె హెచ్చరించారు. వెంచర్లు వేసి అమ్మిన వారి నుంచి బాధితులకు డబ్బులు తిరిగి ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, ఆయన తన గడీ దాటి రావడం లేదని కవిత విమర్శించారు. ప్రజా పాలన అంటూనే ప్రజల గోడు వినేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు. బాధితుల వివరాలు తానే స్వయంగా సేకరించి, ప్రభుత్వ కార్యాలయానికి వస్తానని, ఎక్కడికి రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా పోచమ్మ బస్తీ పరిసరాల్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోయారని, ఇప్పుడు హడావుడిగా వచ్చి పేదలపై ప్రతాపం చూపడం దారుణమని అన్నారు.

## తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం**

**బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్ సహా పలు ప్రాంతాల్లో వర్షం**

**పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నిలిచిన నీరు**



**తొవ్వ ,ప్రతినిధి సెప్టెంబర్ 22:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్ద అంబర్‌పేట మొదల్కెన ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచిపోయింది. ఖైరతాబాద్ - రాజ్ భవన్ రోడ్డులో మోకాలి లోతు వరకు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా మరియు జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# ఎయిరిండియా విమానంలో కలకలం

**- బెంగళూరు నుంచి వారణాసి వెళుతున్న విమానంలో ఘటన - కాక్‌పిట్ డోర్ తెరిచేందుకు ప్రయత్నించిన ప్రయాణికుడు**

**- టాయిలెట్ అనుకుని పొరపడినట్టు వెల్లడి - మొదటిసారి విమానంలో ప్రయాణిస్తున్నట్టు గుర్తింపు... తప్పిన ప్రమాదం**



తొవ్వ అంతర్జాలం ,సెప్టెంబర్ 22:
బెంగళూరు నుంచి వారణాసికి వెళుతున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సోమవారం తీవ్ర కలకలం రేగింది. ఒక ప్రయాణికుడు గాల్లో ప్రయాణిస్తున్న విమానంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచేందుకు ప్రయత్నించడంతో తోటి ప్రయాణికులు, సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది అతడిని అడ్డుకున్నారు. అయితే, విచారణలో అసలు విషయం తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఐఎక్స్-1086 విమానంలో ప్రయాణిస్తున్న వ్యక్తికి విమాన ప్రయాణం ఇదే మొదటిసారి. ప్రయాణ సమయంలో అతను పొరపాటున టాయిలెట్ కోసం వెతుకుతూ కాక్‌పిట్ డోర్ వద్దకు చేరుకున్నాడు. దానిని టాయిలెట్ డోర్‌గా భావించి తెరవడానికి ప్రయత్నించాడు. సిబ్బంది వెంటనే స్పందించి అది కాక్‌పిట్ అని, అందులోకి ప్రవేశం లేదని సున్నితంగా తెలియజేశారు. దీంతో అతను తన సీటులో కూర్చున్నాడు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని, ఈ ఘటనలో ఎలాంటి భద్రతాపరమైన ముప్పు వాటిల్లలేదని పేర్కొంది. విమానం వారణాసిలో ల్యాండ్ అయిన వెంటనే, ఆ ప్రయాణికుడిని నిబంధనల ప్రకారం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్‌ఎఫ్) అధికారులకు అప్పగించామని, ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతోందని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. మరోవైపు, ఆ ప్రయాణికుడు కాక్‌పిట్ డోర్‌కు సరైన పాస్‌కోడ్‌ను ఎంటర్ చేశాడని, హైజాక్ చేసే ప్రయత్నమేమోనన్న అనుమానంతో పైలట్ అడ్డుకున్నాడని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా లభించలేదు.

# సొంత భూభాగంపై పాక్ సైన్యం వైమానిక దాడి..

**- కౌంటర్ టెర్రరిస్ ఆపరేషన్ లో భాగంగా ఓ గ్రామంపై సైన్యం దాడి**

**- మృతుల్లో మహిళలు, చిన్నారులు**

**- ఇళ్ల శిథిలాల కింద మరింతమంది చిక్కుకుని ఉండవచ్చని సందేహాలు**





**తొవ్వ ,ప్రతినిధి,సెప్టెంబర్**
పాకిస్థాన్ సైన్యం సొంత భూభాగంలోనే వైమానిక దాడులకు పాల్పడిరది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లోని ఓ గ్రామంపై మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో 8 బాంబులు జారవిడిచింది. ఈ దాడిలో దాదాపు 30 మంది పౌరులు మరణించారని అధికార వర్గాలు వెల్లడిరచాయి. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారని పేర్కొన్నాయి. ఈ ఘటనకు సంబంధించిన కలవరపరిచే దృశ్యాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తిరాష్ వ్యాలీలోని మాత్రె ధారా గ్రామంపై జరిగిన ఈ దాడిలో అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. ఖైబర్ పఖ్తుంఖ్వా పోలీసుల సమాచారం ప్రకారం.. ఆ ప్రావిన్స్ లో ఉగ్రవాద కార్యకలాపాలు అధికంగా ఉన్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 605 ఉగ్రవాద దాడి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో 138 మంది సామాన్యులు, 79 మంది భద్రతా సిబ్బంది మరణించారు. ఒక్క ఆగస్టు నెలలోనే 129 ఉగ్ర దాడులు జరిగాయని, ఈ ఘటనల్లో ఆరుగురు సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారని అధికారులు వివరించారు.

# పైలట్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం

**- ఎయిరిండియా ప్రమాదంపై సుప్రీంకోర్టు**

**తొవ్వ న,అంతర్జాలం,సెప్టెంబర్ 22:**
అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలెట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఏఏఐబీ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖల్కెన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో లకు నోటీసులు ఇచ్చింది. కాగా ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడిరచింది. రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఆగినట్లు నివేదికలో పేర్కొంది. ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.ఏఏఐబీ ప్రాథమిక నివేదిక వెల్లడ్కెన తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారని ఊహాజనిత వార్తలు




ప్రచురితమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇలాంటి చర్యలు బాధ్యతారాహిత్యమని ఏఏఐబీ ఖండిరచింది. ఈ నేపథ్యంలో ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషన్‌లు దాఖలయ్యాయి. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ఫ్లైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని పిటిషనర్‌ల తరఫు న్యాయవాది కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఏఏఐబీ తుది నివేదికలో పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తామని ప్రశ్నించింది.

# దార్శనికుడు పేదల స్నేహం నూకలకు అక్షర నివాళి



నిరంతరం ప్రజల మధ్య వుంటూ ప్రజల సంక్షేమమే తన ఆశయం గా స్నేహ యుత్ క్లబ్ ద్వారా ఎన్నో సేవకార్యక్రమాలను చేసి ఈ ప్రాంత యువతకు స్ఫూర దృపీగా స్ఫూర్తి ప్రధాత గా నిలిచినా నూకల నరేష్ రేడ్డి గారి గూర్చి, ఆ దార్శనీకుడి అడుగు జాడలు బావితరాలకు తెలియాలని, మహెూన్నత రాజకీయ, ప్రజా శ్రేయస్సుగల ఆయన చరిత్ర ప్రజలకు కళ్ల ముందు కదలాడేందుకే నేడు (23న) మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలోని ఆయన వ్యవసాయ క్షేత్రం (ఏరువాక) ప్రధాన ద్వారం వద్ద ఆయన నిలువెత్తు విగ్రహం ఆవిష్కరణ కానుంది. ప్రజల కోసం వేగిరంగా నడుస్తూన్నట్లు ఉండే నరేష్ రెడ్డి విగ్రహం కళ్ళలో కదలాడేలా ఏర్పాటు చేశారు ఈ ప్రాంతంలో ఆయన ప్రజాసేవకుడిగా బావితరాలకు స్ఫూర్తి నిస్తూ ఆయన దీవెనలు ఎప్పుడు ప్రజలకు ఉండాలని మహబూబాబాద్ – మరిపెడ 365 జాతీయ రహదారి పక్కనే ఓ... మహానేత “నూకల నరేష్ రెడ్డి”నీకార్సయినా ప్రతిబింబం ఈరోజు ఆవిష్కరణ కానుంది. మహబూ బాబాద్ జిల్లా ప్రజలకు గర్వకారణమైన సీనియర్ నేత దివంగత నూకల నరేష్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణకు ప్రజలు అందరు వచ్చి నివాళులు అర్పించడం ప్రతి సంవత్సరం అనవాయితీగా ఉండాలని. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి, రైతు హక్కుల కోసం, డోర్నకల్ ప్రజల ఆత్మ గౌరవం కోసం జీవితాంతం కృషి చేసిన ఈ మహానుభావుడి స్ఫూర్తి, మార్గదర్శకం. ప్రజల మధ్యే ఉండటం, ప్రజల కోసం పనిచేయడం, ఇదే నిజమైన రాజకీయమని ఆయన ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన చూపిన సేవా మార్గాన్ని స్మరించుకుంటూ రాజకీయ నాయకులు, యువకులు ప్రజాసేవ పట్ల చైతన్యం పెంపొందించుకుంటూ గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కొత్త ప్రతిజ్ఞలు చేద్దాం.

**చివరిగా మహానేత గురించి**
నూకల నరేష్ రెడ్డి పదవీ, పార్టీ,మార్పుల కంటే ప్రజల సంక్షేమాన్ని ప్రథమ కర్తవ్యంగా తీసుకున్న నిస్వార్థ రాజకీయవేత్త. ఆయన సేవానిరతి ఇప్పటి తరానికి, బావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అయన ఆశయాలు ఆదర్శాలుముమ్ముందుకు అయన వారసులు తీసుకొని వెళ్లి దిగంతాల్లో ఉన్న ఆయన ఆత్మ కు ఆనందం చేకూరాలని ఆశిస్తూ, ఆయన కలలు సాకారం చేయడం మన అందరి బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా పని చేద్దాం,మని సంకల్పస్తూ.

**(నరేష్ రేడ్డి విగ్రహం ఆవిష్కరణ సందర్భంలో తొవ్వ దినపత్రిక అక్షర నివాళి )**

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష ‘ఇండియా’ కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి.ఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, ‘ఇండియా’ కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యున్కెటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.

# మోదీజీ ముందు మీరు ఆచరించండి ...!

**ప్రధాని స్వదేశీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ ఫైర్**

**తొవ్వ ,అంతర్జాలం ,సెప్టెంబర్ 22:**
ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీనిపై ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వదేశీ వస్తువులను వినియోగించాలని ప్రజలకు పిలుపు ఇవ్వడానికి ముందు మీరు దాన్ని ఆచరించి చూపాలని వ్యాఖ్యానించారు.



ఇప్పుడు మీరు వాడుతున్న విదేశీ వస్తువులను బహిష్కరిస్తారా..? అని ప్రశ్నించారు.ఈ మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ‘ప్రధాని గారూ, ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగించాలని మీరు కోరుతున్నారు. మీరు మీకుగా స్వదేశీ వస్తువులను వినియోగించడం మొదలుపెడుతారా..? మీరు రోజూ తిరుగుతున్న విదేశీ విమానాన్ని వదిలేస్తారా..? రోజంతా మీరు వినియోగిస్తున్న విదేశీ వస్తువులను విడిచిపెడుతారా..?’ అని ప్రశ్నించారు. అంతేగాక.. ‘దేశంలో ఉన్న నాలుగు అమెరికా కంపెనీలను మీరు మూసేస్తారా..? డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను, భారత ప్రజలను రోజూ అవమానిస్తున్నారు. మీరు ఏమీ చేయలేరా..? ప్రజలు వారి ప్రధాన మంత్రి నుంచి చర్యలు కోరుకుంటున్నారు. ఉపదేశాలు కాదు’ అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కూడా ప్రధాని స్వదేశీ వ్యాఖ్యలపై విమర్శలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ఇటలీ అద్దాలు, స్విట్జర్లాండ్ గడియారం, అమెరికా ఫోన్, జర్మనీ కార్లు, విదేశీ బ్రాండ్లకు చెందిన దుస్తులు, ఇతర వస్తువులను వాడుతున్నారని.. కానీ ప్రజలకు మాత్రం ఇప్పటికీ ఆయన స్వదేశీ వస్తువులనే వాడాలని చెబుతున్నారని సంజయ్ సింగ్ విమర్శించారు.

# తెలంగాణ బతుకమ్మ తీరొక్క పూలతడి





అనాదిగా వస్తున్నఆచారానికి ప్రతీక బతుకమ్మ పూలనే పూజ చేసే సరికొత్త తెలంగాణ సింగిడీ బతుకునిచే బతుకమ్మ పండుగ' బతుకమ్మలో ఎన్ని రకాల పూవులు పేరుస్తామో అన్ని రకాల అనుభవాలు, ఆనందాలు ఆడవాళ్లకి. మారింది సమాజం, మారింది పరిస్థితులు అని లెక్కలు, కాగితాలు సర్వేలు ఏమేమో చెప్తారు కానీ చుట్టూ చూస్తే పరిస్థితి ఎప్పటిలాగానే ఉంది. అందుకేనేమో తెలంగాణలో బతుకమ్మ తల్లి వెలిసినట్టుగా గట్టిగా అనిపిస్తుంది నాకు. ఒక నలభై, యాభై ఏండ్ల కిందటి వరకు బతుకమ్మ పండుగకు తల్లిగారింటికి పోని ఆడవాళ్లు ఉండరు. పెళ్లిదాకా ఎటూ ఉంటారు. పెండ్లి తర్వాత నుంచి మొదలుపెడితే పిల్లలకు పది పన్నెండేండ్లు వచ్చేవరకన్న తల్లిగారింటికే పోవడం, సంతోషంగా పుట్టింట్లో దోస్తులతో ముచ్చట్లు, పిల్లలకి తినిపించడాలు, జడలు వేయడాలు, స్నానాలు, కొత్త బట్టలు- వీలుంటే కొనడాలు లేకుంటే అత్తగారింట్లో కొన్న వాటిని అందరికీ ఎంతో ఆనందంతో చూపడం.. అబ్బో ఒక్క పని కాదు. పిల్లల చదువు కొంచెం పెరుగుతున్న కొద్దీ ఆమె తన ఇల్లు, పిల్లల చదువులు మొదల్కైన వాటితో ఊపిరి తీయలేనంత బిజీ అయిపోతుంది. ఇంకా అనేక సాదకబాధకాలు కూడా తోడవుతయి. తల్లిగారింటికి వెళ్లడం తగ్గిపోతుంది. బతుకమ్మ తల్లిగారింట్లో ఐతే ఒకరకంగా అత్త గారింట్లో ఐతే ఇంకోరకంగా తప్పక ఉంటుంది అమ్మాయిలకి. ఎట్లా అంటారా? అత్తింటిలో ఎంత లేదన్న కొంచెం మనసు, ఒళ్ళు దగ్గరపెట్టుకొని చేసుడు, అమ్మ దగ్గర కొంచెం అటు ఇటు అయినా నడుస్తుంది. అమ్మ సర్దుకుపోతది. పైగా కొంచెం దోస్తులదగ్గరికి ఇంకా ఆ ఊళ్ళోనే చుట్టాలు ఉంటే పోయిరావడానికి అమ్మనే చొరవ తీసుకొని పో బిడ్డ పన్లు నేను చేసుకుంటా.. పిల్లల్ని కూడా చూసుకుంటా అంటది. బతుకమ్మ సాంప్రదాయం ప్రకారం కొందరు ఇప్పటికీ బొడ్డెమ్మ నుంచి బతుకమ్మలు మొత్తం జరుపుకునే వాళ్ళున్నారు. బతుకువేటలో తీరిక లేక కేవలం మొదటిది, చివరిది చేస్తున్నారు.సద్దుల బతుకమ్మ తోనే సరిపెట్టేవాళ్లున్నారు. సద్దుల బతుకమ్మ రోజు మాత్రం పల్లె పట్నం అని కాక తెలంగాణా అంతటా ఒక వంద పండుగల వైభోగం, సందడి. ఆ సంబురమే వేరు. గునుగు, తంగేడు, చామంతి, బంతి, కలువ, గన్నేరు, గులాబీ, మల్లెలు ఇట్ల దాదాపు ఎన్ని రకాల పూలు మనకి అందుబాటులో ఉంటాయో అన్నిటిని పేరుస్తూ ఆ మధ్యలో ఖాళీ అంతా గునుగు తంగేడు తరుగుతో నింపుతూ గట్టిగా ఇంకో కంచంతో ఒత్తుతూ చక్కటి అందమైన బతుకమ్మని పేర్చి దేవుడి గది దగ్గరే ఒక పీట వేసి పెడతారు. ఆ తర్వాత ఇంకో తోడు బతుకమ్మని పేరుస్తారు. పూజ చేసేటప్పుడు పసుపుతో గౌరమ్మను చేసి తమలపాకుల్లో చిన్న బతుకమ్మని పళ్లెంలో సర్దిపెడతారు. బతుకమ్మలకి పెట్టే అగరొత్తుల వాసన ఆ రోజంతా అందరి ఇళ్లల్లో ఒక అలౌకిక భావన తెప్పించి తీరుతుంది.సాయంత్రం కలిగిన తీరుగా కొత్తవి.. లేకుంటే పెళ్లి నాటివి పట్టుచీరలు పెళ్లి అయినవాళ్ళు, పిల్లలు ఉన్నవాటిలో కొత్తవి కట్టుకుంటారు. ఉంటే బంగారు నగలు కూడా తప్పక వేసుకొని ఎవరింటిముందు వాళ్లు అలికి ముగ్గేసి రెండు బతుకమ్మలని పెట్టి ఒకటి రెండు చిన్న పాటలతో లయబద్ధంగా చప్పట్లు చరుస్తూ ఆడిన తర్వాత దగ్గరలో ఉన్న గుడి లేదా కూడలి లాంటి చోట చీకటి పడేదాక ఆడతారు. అక్కడి నుంచి అందరూ పల్లెల్లో చక్కగా చెరువు లేదా కుంటలు లేదా కాలువల దగ్గరికి పోవడం అక్కడ ఎంపలీ చెట్టు కొమ్మలు బతుకమ్మల మధ్య పెట్టి ఒక రెండు చుట్లు తిరిగి అందరూ ఒకరికొకరు పసుపు కుంకుమలు పెట్టుకొంటరు. తర్వాత పోయిరావమ్మ మల్లొచ్చే ఏడుకు మళ్ళీ రావమ్మా అని నీళ్లల్లో ఆడిస్తూ మెల్లగా వదిలిపెడతారు. సద్దుల బతుకమ్మ రోజు చేసే చింతపండు పులుసు చద్ది ఒక ప్రత్యేక రుచి అని చెప్పాలి. అదే కాకుండా ఇంకో నాలుగు రకాల చద్దులు, తియ్యటి గరిజెలు, శనగపప్పు బరకగా పట్టిన పిండితో చేసే వడలు అన్నీ బతుకమ్మ నిమజ్జనం చేసిన దగ్గరే ఒకరికొకరు సంతోషంగా పంచుకుని కలిసిమెలిసి తింటరు. ఎంతో సంబురాన్ని నింపుకొని మెల్లగా ముచ్చట్లతో ఇంటికి చేరుకుంటరు. బతుకమ్మ పండగ నిజంగా ఒక సంవత్సరానికి సరిపడా ఉత్సాహాన్ని ఇస్తుందని నా నమ్మకం. నాకు ఇప్పటికీ అదే అనుభూతి. బతుకమ్మ పండుగ సందర్భంగా ఇప్పటికీ తల్లిగారి ఇంటికి పోయే అవకాశమున్న ప్రతివాళ్లు తప్పక వెళ్లాలి. పల్లె అమాయకత్వం మారినా ఆ ప్రేమలు, బంధాలు, ఆప్యాయతలు ఇసుమంత కూడా చెక్కుచెదరలేదు ఇప్పటికీ. ఇండ్లల్లో సౌకర్యాలు కొత్తగా ఎన్నో వచ్చినా కూడా పల్లె సౌకుమార్యం అట్లనే పదిలంగా ఉంది. ఒకరికొకరు సహాయపడే తత్వం ఇంకా తడిగానే ఉంది.

**(బతుకమ్మ 9 రోజులు తొమ్మిది రకాల పూల వైవిధ్యాలతో కొత్త సొబగులు అద్దుకొని ఆడపడుచుల బతుకమ్మ వేడుకలతో ముందుకు వెళుతూ తొవ్వ అక్షర ఘటం )**

# వారి జోలికొస్తే మాడి మసైపోతావ్

**- పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దు - రేవంత్ ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ మాస్ వార్నింగ్**



**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 22:** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను కూలగొట్టింది హైడ్రా. కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఇవాళ(సోమవారం) పరామర్శించారు ఈటల రాజేందర్. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని చెప్పుకొచ్చారు ఎంపీ ఈటల రాజేందర్. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టుకొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటున్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటున్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర?ంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్ అయ్యారు.

## సొమాలియా వెళ్లే నౌకలో మంటలు..



**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని పోర్‌బందర్ నుంచి సొమాలియా వెళ్లే నౌకలో మంటలు చెలరేగాయి. సుభాష్ నగర్ జెట్టీ వద్ద లంగరు వేసిన కార్గో షిప్‌లో సోమవారం ఉదయం మంటలు వ్యాపించాయి. దీంతో మూడు అగ్నిమాపక వాహనాలు అక్కడకు చేరుకున్నాయి. నౌకలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. కాగా, జామ్‌నగర్‌లోని హెచ్‌ఆర్‌ఎం అండ్ సన్స్ కంపెనీకి చెందిన ఈ నౌకలో బియ్యం బస్తాలు లోడ్ చేశారు. ఈ బస్తాలకు మంటలు వ్యాపించడంతో తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ కార్గో షిప్‌ను సముద్రంలోకి లాక్కెళ్లారు. మరోవైపు బియ్యం లోడ్ ఉన్న ఆ నౌక సొమాలియాలోని బొసాసోకు వెళ్లాల్సి ఉన్నదని అధికారులు తెలిపారు. అందులో మంటలు చెలరేగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ఆ నౌక నుంచి మంటలు ఎగసిపడుతున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.ဂ

## ఇంజినీరింగ్ జూనియర్ విద్యార్థి ఆత్మహత్య



**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 22:**
మేడ్చల్ నారపల్లిలో ఇంజినీరింగ్ విద్యార్థి సాయితేజ ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్‌లో ఉరి వేసుకోవడం కలకలం రేపుతోంది. సాయితేజ ఆత్మహత్యకు సీనియర్ల వేధింపులే కారణమని అతని స్నేహితులు ఆరోపిస్తున్నారు. సీనియర్లు బలవంతంగా మద్యం తాగించి, ఒక బార్‌లో 10 వేల బిల్లు కట్టాలని ఒత్తిడి చేశారని చెబుతున్నారు. ఆ వేధింపులతోనే సాయితేజ ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. ఆత్మహత్యకు ముందు తల్లిదండ్రులకు సెల్ఫీ వీడియో పంపించాడు సాయితేజ. సాయి తేజది ఆత్మహత్య కాదు హత్యేనని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కుమారుడిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని సాయితేజ తండ్రి ప్రేమ్ సింగ్ ఆరోపిస్తున్నారు. సాయితేజ మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని బంధువులు చెబుతున్నారు. సాయితేజది ఆత్మహత్య కాదని చెబుతున్నారు. కాగా.. ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాంకేతికతతో ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు: సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 22:** పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని ఉద్ఘాటించారు. విశాఖలో కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్స్ సభకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్- డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో జరుగుతున్న 28వ జాతీయ ఈ - గవర్ననెన్స్ సదస్సులో ప్రసంగించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ -గవర్నెన్స్ అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# మేడారం జాతరను ఘనంగా నిర్వహించాలి

**లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి**

**భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణం**

**జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయండి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరను మరింత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. జాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి మంగళవారం రోజు ప్రత్యక్షంగా మేడారం క్షేత్ర స్థాయి సందర్శించనున్నారు. మేడారం జాతర కోసం గతంలో తాత్కాలిక ఏర్పాట్లు జరిగేవి. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనుల కోసం వంద రోజుల కార్యాచరణను నిర్దేశించిన ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై మేడారంలో సమీక్షిస్తారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రాన్కెట్, ల్కెమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడ్కెన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది.గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం, దర్శనాలతో సరిపుచ్చేవారు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వారాంతం, ఇతర సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# బడాబాబుల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

**- గాజులరామారంలో ఆక్రమణల కూల్చివేత**

**- 317 ఎకరాల భూమికి కబ్జాల నుంచి విముక్తి - రూ. 15 వేల కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా**





బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉక్కుపాదం మోపింది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడిరది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొలగించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. ఇందులో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ యజమానులు, కొంతమంది అధికారులు ఉన్నారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ప్రభుత్వ భూమిలో రహదారుల నిర్మాణం, కరెంటు కనెక్షన్లు ఇలా దర్జాగా సాగిపోయిన బడాబాబుల దందాకు హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

**పేదల పేరిట కబ్జాలు మరోవైపు..**

ప్రగతినగర్‌వైపు బడాబాబులు ఏకంగా వెంచర్లు, లే ఔట్లు వేస్తే.. గాజులరామారం సర్వే నంబర్లు 329/1, 342 లో ఉన్న ప్రభుత్వ భూమిని 60 గజాలు, 120 గజాల ప్లాట్లచొప్పున పేదలే లక్ష్యంగా పెట్టుకుని అమ్మేసుకున్న రౌడీషీటర్లు, స్థానిక చోటమోటా నాయకులు, గుండాగిరి, దాదాగిరితో బతుకుతున్న మరికొందరికి కూడా హైడ్రా చెక్ పెట్టింది. జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న షేక్ అబిద్ ఏకంగా లక్ష్మి మురళి హుస్సేన్ పేరుమీద ప్లాట్ల విక్రయాలు జరిపారు. బోడాసు శ్రీనివాస్(డాన్ సీను), ఏసుబాబు, సయ్యద్ గౌస్ బాబు, మనీష్, దేవా ఇలా ఎవరికి వారు ఆక్రమించేసి ప్లాట్లుగా అమ్మేసుకున్న వారికి హైడ్రా ఆదివారం చెక్ పెట్టింది. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా వీరికి సహకరించినట్టు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో హైడ్రా విచారణ చేపట్టింది. 60, 120 గజాల చొప్పున ప్రహరీ నిర్మించి.. అందులో ఒక గదిని కట్టి.. కిరాయి లేకుండా ఒక కుటుంబానికి అద్దెకు ఇవ్వడం.. కొనుగోలుదారుడు దొరికిన తర్వాత ఆ ప్లాట్‌ను అమ్మేయడం.. తర్వాత మరో ప్లాట్ ఇలా సాగిపోయిన కబ్జాలకు హైడ్రా చెక్‌పెట్టి... ఆక్రమణల దందాకు బ్రేకులు వేసింది.

**పేదల ఇళ్ల జోలికి వెళ్ల లేదు..**

ఇప్పటికే నివాసం ఉంటున్న వారి ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లలేదని మరోసారి స్పష్టంచేసింది. రౌడీల ఆధీనంలో ఉండి అమ్మకానికి సిద్ధంగా ప్రహరీలు నిర్మించి ఉన్న వాటిని మాత్రమే హైడ్రా తొలగించింది. అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇంటింటికీ వెళ్లిన హైడ్రా అధికారులు పదేపదే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మొదట్లో అక్కడ నివాసం ఉంటున్నవారు ఆందోళన చెందినా.. వారికి స్పష్టమైన హామీ లభించడంతో ఊరట చెందారు. హైడ్రా, జీహెచ్ ఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులు పలుమార్లు ఈ విషయాన్ని స్పష్టం చేయడంతో పాటు.. అక్కడ కూల్చివేతలను గమనించిన స్థానికులు ఆందోళన చెందలేదు. ఎవరైతే అక్కడ బోర్డులు పెట్టి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారో వారే ఆందోళనకు దిగారు. నవాసితులుగా చూపించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ ఎత్తుగడలన్నిటినీ చిత్తు చేస్తూ ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసే పనిని వేగవంతం చేసింది.

**పూర్తి స్థాయిలో పరిశీలించాకే చర్యలు..**

గాజుల రామారంలోని సర్వేనంబరు 307 తో పాటు.. ఆ పక్కనే ఉన్న సర్వే నంబర్లలో 444 ఎకరాలకు పైగా ప్రభుత్వభూమి ఉంది. ఇందులో సర్వే నంబరు 307లోనే 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పటి ప్రభుత్వం ఈ భూమిని అప్పగించింది. ఆ తర్వాత రాష్ట్రం విడిపోవడం.. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఆస్తుల పంపకాల్లో జరిగిన జాప్యాన్ని ఆసరాగా తీసుకుని ఎవరికి వారు ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ విషయమై హైడ్రాకు స్థానికుల నుంచి పెద్ద మొత్తంలో ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల మేరకు సర్వే నంబర్ల వారీ.. విచారణను హైడ్రా చేపట్టింది. రెవెన్యూ అధికారులు, జీహెచ్ ఎంసీ, ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో 5 – 6 సార్లు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. 6 నెలలుకు పైగా పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకుంది.

# సింగరేణి కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేం

**సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త**

**లాభాల్లో 34 శాతం మేరకు బోనస్‌ను ప్రకటన**

**పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉంది**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. గడిచిన ఏడాది కాలంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడిరచిన లాభాలు, సాధించిన విజయాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు.సింగరేణి కార్మికులకు బోనస్ అందించాలన్న అంశంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, సింగరేణి లాభాల్లో 34 శాతం మేరకు 819 కోట్ల రూపాయలను బోనస్‌ను ప్రకటించారు. తాజాగా ప్రకటించిన బోనస్ వల్ల ప్రతి కార్మికుడికి 1,95,610 రూపాయల చొప్పున ప్రయోజనం చేకూరనుంది. గతేడాది తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ. 5 వేల చొప్పున బోనస్ అందజేయగా, ఈసారి రూ. 5,500 చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించి నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను పన్నులు పోగా సింగరేణి 6,394 కోట్ల మేరకు లాభాలను గడిరచగా, అందు లో సింగరేణి సంస్థ విస్తరణకు 4,034 కోట్లు కేటాయించారు. మిగిలిన 2360 కోట్లను వివిధ రూపాల్లో కార్మికుల సంక్షేమ కార్యక్రమాలకు వినియో గించడంతో పాటు, అందులో 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తంగా దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. దసరా పండుగను పురస్కరించుకుని ఈ బోనస్ ప్రకటించగా దీపావళి పండుగ సందర్భంలో బోనస్‌కు సంబంధించి మరో ప్రకటన చేస్తామని తెలియజేశారు. సింగరేణి అభివృద్ధిలో సహకరించిన కార్మిక సంఘాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికుల త్యాగం, శ్రమ, చరిత్ర ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న దశలో బొగ్గు ఉత్పత్తిని స్తంభింపజేసి ఆనాటి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు ప్రత్యేకమైన పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణలో వారి భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని చెప్పారు. బొగ్గు గనుల ద్వారా సింగరేణి మొత్తం జాతికే వెలుగులు అందిస్తోందని, దేశంలో పరిశ్రమలు లాభసాటిలో నడుస్తున్నాయంటే కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచాలని నిర్ణయించామని అన్నారు. శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికులకు లాభాల్లో వాటాలను పంచడంతో పాటు సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, విస్తరణ కార్యక్రమాలు, కార్పొరేట్ రంగంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్మికుల సంక్షేమం, అభివృద్ధి సాధించే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ రంగంతో పోటీ పడి తలెత్తుకునేలా భవిష్యత్తు పెట్టుబడులు, ప్రణాళికలతో ముందుకు వెళ్లే విషయంలో కార్మిక సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు గత ప్రభుత్వ హయాంలో టెండర్లలో పాల్గొనకపోవడం వల్ల కోల్పోయిన రెండు గనులను తిరిగి సింగరేణి ఆధ్వర్యంలోకి తీసుకొచ్చే విషయంలో అన్ని మార్గాలను అన్వేషిస్తామని స్పష్టం చేశారు ప్రస్తుత పోటీ ప్రపంచంతో సింగరేణి కూడా పోటీ పడుతుందని, ఆయాచిత లబ్ది కోసం ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి మనుగడ, లాభాల ఆర్జన, ప్రపంచంతో పోటీ పడటం వంటి కీలక అంశాలపై కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమాలోచనలు చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు పోతామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో రాష్ట్రం దాదాపు 7 వేల కోట్ల మేరకు ఆదాయం కోల్పోతోంది.ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. జీఎస్టీ సవరణలతో ఏర్పడిన వ్యత్యాసాన్ని పూరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ విషయంలో ఉప ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని చెప్పారు. మీడియా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు , అధికారులు పాల్గొన్నారు.



## ముక్కుకి క్లిప్.. నోటికి ప్లాస్టర్‌తో యువతి సూసైడ్

**తొవ్వ ,ఏపీ సెప్టెంబర్ 22:**




గుంటూరు జిల్లా అశోక్‌నగర్‌లో విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపుతోంది.. ఏలూరుకు చెందిన కావ్య ముక్కుకి క్లిప్ పెట్టి.., నోటికి ప్లాస్టర్ వేసుకుని సూసైడ్ చేసుకుంది. అశోక్‌నగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కావ్య నిన్న రాత్రి చివరిసారిగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడిరది. అయితే, తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందనే విషయంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. శ్రావ్య కాలేజ్ లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలోనే.. ఆమె బలవన్మరణానికి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.. ఇదిలాఉంటే.. కావ్యది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. కావ్య ఆత్మహత్యకు కారణం ఏంటన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.. ఇంజినీరింగ్ విద్యార్థిని శ్రావ్య ఆత్మహత్య ఘటనపై విచారణ చేస్తున్నామని.. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రూమ్మేట్‌తో తనకు ఆత్మహత్య చేసుకోవాలని ఉందని శ్రావ్య చెప్పినట్లు విచారణలో తేలిందన్నారు. నోటికి ప్లాస్టర్, ముక్కుకు క్లిప్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడిరదని తెలిపారు. సాధారణంగా ఇలా ఆత్మహత్య చేసుకోవడం కష్టం.. కానీ శ్రావ్య అలాగే ఆత్మహత్య చేసుకుందని.. సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పవన్ కల్యాణ్‌తో లోకేష్ భేటీ..

**తొవ్వ ,ప్రతినిధి సెప్టెంబర్ 22:**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మంత్రి నారా లోకేష్ సోమవారం అసెంబ్లీలో భేటీ అయ్యా రు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈనెల 25వ తేదీన జరుగనున్న మెగా డీఎస్సీ కార్యక్రమానికి పవన్‌ని ఆహ్వానించారు లోకేష్. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నామని తెలిపారు. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. మెగా డీఎస్సీ వల్ల ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అలాగే, అసెంబ్లీలోని లోకేష్ ఛాంబర్‌లో జీఎస్టీ సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. లోకేష్ నేతృత్వంలో మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ సమావేశమయ్యారు. అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ఏపీకి కలిగే లబ్ధి, తదితర అంశాలపై మంత్రులు చర్చించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్యులకు కలుగుతున్న లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ అవగాహన కార్యక్రమాలు చేపడదామని లోకేష్ దిశానిర్దేశం చేశారు.

## జీఎస్టీపై మోదీవి జిత్తులమారి వేషాలు

**- దేశంలో నేటి నుంచి జీఎస్టీ 2.0 అమలు**

**- మోదీ ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు**

**- 8 ఏళ్లలో రూ.55 లక్షల కోట్లకు పైగా వసూలు చేశారని ఆరోపణ**

**- ఇప్పుడు ఇచ్చింది రూ.2.5 లక్షల కోట్ల ఉపశమనమేనని వ్యాఖ్య**

**- వంద ఎలుకలు తిన్న పిల్లితో మోదీ చర్యలను పోల్చిన షర్మిల**



**తొవ్వ ,ప్రతినిధీ ,సెప్టెంబర్ 22:**

కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ తీరు "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది" అని ఘాటుగా విమర్శించారు. ఇన్నాళ్లు పన్నుల భారంతో సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, ఇప్పుడు సంస్కరణల పేరుతో కంటితుడుపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, గత 8 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' రూపంలో ప్రజల నుంచి ఏకంగా రూ. 55.44 లక్షల కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. ఇప్పుడు 2.0 సంస్కరణల ముసుగులో కేవలం రూ. 2.5 లక్షల కోట్ల మేరకే ఉపశమనం కల్పిస్తోందని అన్నారు. "జీఎస్టీతో దోచింది కొండంత అయితే, ఇప్పుడు ఇస్తున్న తగ్గింపు గోరంత మాత్రమే" అని ఆమె విమర్శించారు. జీఎస్టీ పేరుతో ప్రజలకు లోత్కెన గాయం చేసి, ఇప్పుడు దానికి ఆయింట్‌మెంట్ రాయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని షర్మిల వ్యాఖ్యానించారు. బీజేపీవి 'బ్యాండ్–ఎయిడ్ రాజకీయాలు' అని, వీటిని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఆమె స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఇప్పుడు నవశకం, ఆత్మనిర్భరత వంటి మాటలు మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని అన్నారు. జీఎస్టీ విషయంలో మోదీవి జిత్తులమారి వేషాలని దుయ్యబట్టిన షర్మిల, ఈ తాజా సంస్కరణలు కేవలం బీజేపీ చేసిన ఆర్థిక గాయాలను కప్పిపుచ్చుకునేందుకేనని విమర్శించారు. సామాన్యులను గుల్ల చేసి, ఇప్పుడు ఉపశమనం కల్పిస్తున్నట్లు మాట్లాడటం మోసపూరితమని ఆమె పేర్కొన్నారు.



# మీనాక్షి చౌదరి ట్రావెల్ డైరీ స్పెషల్..

ఎ ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది హర్యానా సుందరి మీనాక్షి చౌదరి. ఆ తర్వాత హిట్ 2, గుంటూరు కారం సినిమాలతో హిట్స్‌ను ఖాతాలో వేసుకుంది. గతేడాది మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన లక్కీ భాస్కర్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. ఎప్పుడూ ఏదో ఒక ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో ఫుల్ బిజీగా ఉండే ఈ భామ కాస్త బ్రేక్ తీసుకొని వెకేషన్ టూర్ ప్లాన్ చేసుకుంది. ఇంతకీ మీనాక్షి చౌదరి ఎక్కడికెళ్లిందనుకుంటున్నారా..? ఈ భామ జపాన్ దేశానికి టూర్ వేసింది. స్టైలిష్ డ్రెస్‌లో ఉన్న మీనాక్షి జపాన్ వీధుల్లో వర్షం పడుతుంటే గొడుగు పట్టుకొని మాన్‌సూన్ అందాలను ఆస్వాదించింది. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి. ఓ వైపు ఛమక్కుమని మెరుస్తున్న చెవిపోగులు, మరోవైపు సాధారణ పోనీటైల్ లాంటి జుట్టుతో ఉన్న ఈ చిన్నది అందమైన చిరునవ్వుతో అందరినీ ఆకర్షిస్తోంది. ప్రతీ వీధిలో మీనాక్షి చౌదరి దిగిన ఫొటోలు జపాన్ టూర్‌ను ఎలా ఎంజాయ్ చేసిందో చెప్పకనే చెబుతున్నాయి. జపాన్ వెకేషన్‌లోని ప్రతీ ఫ్రేమ్ తన ట్రావెల్ డైరీలో ప్రత్యేకంగా నిలిచిపోయేలా కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. 'కొన్ని యాదృచ్ఛిక విషయాలు, సంఘటనలు మనలో శాశ్వత ముద్ర వేస్తాయి. ఈ అద్భుతమైన రోజు నుండి నాకు అలాంటి ఒక జ్ఞాపకం లభించినందుకు నేను కృతజ్ఞురాలినని భావిస్తున్నాను. జపాన్‌లో మేము ఒక అందమైన కేఫ్‌ను గుర్తించాం. అద్భుతమైన వర్షాభావ దృశ్యాల నుండి అక్కడి అందమైన మనుషులతో అందంగా తయారు చేసిన జపనీస్ టీ వరకు అన్నీ ఆస్వాదించాం' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో క్యాప్షన్ పెట్టింది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న మీనాక్షి చౌదరి. ప్రస్తుతం అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తోంది.




# బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ..

### ఈసీఐఆర్ రద్దు చేసేందుకు 'సుప్రీం' నో..!

బాలీవుడ్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో దాఖలు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జాక్వెలిన్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం.. ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ని రద్దు చేయాలన్న జాక్వెలిన్ విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు జూలై 3న ఇచ్చిన ఉత్తర్వు అమలులో ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసులు సుకేశ్ చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేయడంతో వివాదం మొదలైంది. ఫార్మాస్యూటికల్ కంపెనీ రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్లు శివిందర్ సింగ్, మల్వీందర్ సింగ్ భార్యలను రూ.200కోట్లకుపైగా మోసం చేసినట్లు సుకేశ్‌పై ఆరోపణలున్నాయి.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తును ప్రారంభించి.. ఈసీఐఆర్ దాఖలు చేసింది. దర్యాప్తు సమయంలో శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ పేరు సైతం వెలుగులోకి వచ్చింది. జాక్వెలిన్‌కు సుకేశ్ ఖరీదైన బహుమతులు ఇచ్చినట్లుగా ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో నటిని ఈ కేసులో నిందితురాలిగా చేర్చింది. జాక్వెలిన్ చాలాసార్లు ఈడీ విచారణకు హాజరైంది. అయితే, ఈడీ దాఖలు చేసిన ఈసీఐఆర్ చట్టబద్ధంగా నిలకడగా లేదని.. ఈ కేసులో తనను అనవసరంగా ఇరికించారని జాక్వెలిన్ తన పిటిషన్‌లో పేర్కొంది. తనపై ఉన్న కేసు బలహీనంగానే ఉందని.. దాన్ని కొట్టివేయాలని కోర్టును కోరింది. ఢిల్లీ హైకోర్టు జులైలో జాక్వెలిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించగా.. సుప్రీంను ఆశ్రయించింది. తాజాగా సుప్రీంకోర్టులో సైతం ఎదురుదెబ్బ తగిలింది. కేసు నుంచి ఉపశమనం లభించకపోవడంతో జాక్వెలిన్‌కు ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం విచారణను ఎదుర్కోవాల్సి రానుంది. ఈడీ సేకరించిన ఆధారాల ఆధారంగా నటిపై చచర్యలు తీసుకోనున్నారు. అయితే, జాక్వెలిన్‌కు ఇంకా అప్పీల్, బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించవచ్చని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌లోనూ అదే దూకుడు.. మహావతార్ నరసింహ ఉగ్రరూపం







హిందూ పురాణాల నేపథ్యంలో యానిమేటెడ్ సినిమాగా వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసింది 'మహావతార్ నరసింహ' . కన్నడ టాప్ ప్రొడక్షన్ హౌస్‌లైన హొంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా తెరకెక్కించాయి. ప్రపంచ వ్యాప్తంగా జూలై 25న థియేటర్లలో విడుదలై ఘన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు వసూళ్లను రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 19 నుంచి పలు భారతీయ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లోనూ తన దూకుడు ప్రదర్శిస్తోంది. నెట్‌ఫ్లిక్స్ ఇండియాలో టాప్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ముందుగా అంతా ఊహించినట్టుగానే అద్భుతమైన వ్యూయర్ షిప్‌తో డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా దండయాత్ర కొనసాగిస్తోంది. అశ్విన్ కుమార్ స్టోరీ టెల్లింగ్, సాలిడ్ విజువల్స్‌కు కుటుంబ ప్రేక్షకులు, చిన్నారులు ఫిదా అయిపోతున్నారు.

హిందూ పురాణాల లోని శ్రీమహావిష్ణువు దశావతారాలను ఆధారంగా చేసుకుని ఏడు భాగాలుగా రూపొందించే 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో ఫస్ట్ పార్టుగా వచ్చింది మహావతార్ నరసింహ. ఈ ఫ్రాంచైజీలో రాబోయే నెక్ట్స్ పార్టులపై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

# ఇక సస్పెన్స్ షురూ.. మోహన్‌లాల్ దృశ్యం 3 లాంచ్




మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన చిత్రం దృశ్యం . సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేసే ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. మోహన్ లాల్, మీనా కాంబోలో వచ్చిన ఈ ఫ్రాంఛైజీలో దృశ్యం 2 కూడా వచ్చింది. కాగా ఇప్పుడిక మరోసారి ట్విస్టులతో కూడిన థ్రిల్‌ను ప్రేక్షకులకు అందించేందుకు మూడో పార్టుకు సంబంధించిన అప్‌డేట్ అందించారు మేకర్స్. దృశ్యం 3 సోమవారం లాంచ్ అయింది. కేరళలోని పూతొట్ట లా కాలేజీలో మోహన్ లాల్, జీతూజోసెఫ్ అండ్ టీం సమక్షంలో పూజా కార్యాక్రమాలతో దృశ్యం ఘనంగా మొదలైంది. దీంతోపాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైనట్టు సమాచారం. మూడో పార్టులో కూడా మీనా మరోసారి తన పాత్రలో కనిపించనుంది. దృశ్యం 3లో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది టీం. మొత్తానికి చాలా కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టుకు సంబంధించి క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు మోహన్‌లాల్. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ షేర్ చేసిన ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతున్నాయి. దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

## భద్రకాళి అమ్మవారిని,పద్మాక్షి అమ్మవారిని,రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే,ఎంపీ

### శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని,ఎంపీ కావ్య



**తొవ్వ ,ప్రతినిధి సెప్టెంబర్ 23:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని,వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా ఆలయాల్లో జ్యోతి వెలిగించి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను



అధికారికంగా ప్రారంభించారు.వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని,నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందని,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గతంలో లేని విధంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ వేడుకల్లో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు,అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ.

### -గుడిపెల్లి రమేష్ రెడ్డి.



**బయ్యారం,తోవ్వ,సెప్టెంబర్ 21 :** తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని గుడిపెల్లి రమేష్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఎంగిలి పువ్వు బతుకమ్మతో వేడుకలు మొదలై సోమవారం అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి జరుపుకున్నారు.సప్పిడి పప్పు,బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.ఈ సందర్భంగా గుడిపెల్లి లావణ్య మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ వాసులకు ఓ ప్రత్యేకమైన పండుగ అని అన్నారు.ప్రపంచంలో ఏడా లేనివిధంగా పూలను పూజించే ఏకైక పండుగ ఒక తెలంగాణలో మాత్రమే కనిపిస్తుందని అన్నారు.ఎంతో విశిష్టత ఉన్న బతుకమ్మ సంబరాలు ఐక్యత స్ఫూర్తిని చాటేలా అన్ని వర్గాల వారు జరుపుకోవాలని,ఈ తొమ్మిది రోజుల పాటు జరిగిన ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు. మొదటి రోజు నుండి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు

## చలో ప్రగతి భవన్, ముందస్తు అక్రమ అరెస్టులు.....



**నర్సంపేట, సెప్టెంబర్ 22, తొవ్వ న్యూస్:** లంబా డి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ విషయంలో ముందస్తు అక్రమ అరెస్టులు చేశారు .లంబాడి ఆదివాసుల మధ్య చిచ్చుపెడుతున భద్రాచలం కాంగ్రెస్ఎమ్మెల్యేతెల్లంవెంకట్రావు మరియు ఆదిలాబాద్ కు చెందిన సోయం బాబురావు వీరిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ చేయాలనిమరియుపార్టీసభ్యత్వంనుంచితొలగించాలని తదితర డిమాండ్లతో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించినఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టులో లంబాడీలు ఎస్టీ హోదా కలిగి లేరు అని పెట్టిన కేసును విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్చేస్తున్నాం.పోలీసులు అరెస్ట్ చేసినవారిలోతేజావత్వాసునాయక్.లంబాడిహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య జగన్ నాయక్లంబాడిహక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుమరియుతెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ సుభాష్ నాయక్ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు భూక్యా కళ్యాణ్కుమార్,ని అరెస్ట్ చేశారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

### జంతు శాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు.

**తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 22** వాలంటీర్లు సీజనల్ గా సంభవించే వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెంలోప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 3వ రోజు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు కాగా. ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు వాలంటీర్లు వ్యాయామం చేశారు. అనంతరం 9 నుండి 11:30 గంటల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొాక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాంగ్రెసు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి. జంతు శాస్త్ర అధ్యాపకుడు వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులను కలగజేసే దోమలు పెరుగుతాయని కావున నీటి నిల్వలను లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. వాలంటీర్లు సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఐశ్వర్య, నవ్య, సంగీత, యమున, అఖిల, పవన్, అఖిల్, చరణ్, నవీన్, విశాల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్సై,

### ప్రజలను భయపెట్టకుండా నమ్మకంగా బోరు వేయండి,

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గండ్రాతి సతీష్,



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 22,** మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో విగ్నేశ్వర బోర్ వెల్ కార్యాలయాన్ని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గండ్రాతి సతీష్ ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రంలో విగ్నేశ్వర బోర్ వెల్ కార్యాలయాన్ని టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బోరు వేసుకునే రైతులు కానీ ఇంటి ఆవరణంలో వేసుకునే ఇంటి యాజమానులను భయపెట్టకుండా నమ్మకంగా బోర్లు వేయాలని సూచించారు. మండల కేంద్రంలో కార్యాలయం ఉండటం వలన ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. ఒక కంపెనీపై ప్రజలు నమ్మకం పెంచుకునే విధంగా ఉండాలి, కానీ నమ్మకం పోగొట్టుకునే విధంగా కంపెనీ యజమాన్యం ఉండకూడదని సూచించారు, బోర్ వెల్ యాజమాన్యం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మోసపూరితంగా కాకుండా నాణ్యమైన పద్ధతిలో బోర్లు వేసి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ఒకప్పుడు ఇంటి ఆవరణంలో చేత బావులు ఉండేవి, రాను రాను అవి పోయి బోర్లు వచ్చాయి బోర్లు రావడం వలన కొద్దిపాటి చోటులో కూడా బోరు వేసుకొని జలధారను స్వదేనియోగం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, పేరం ఉపేందర్, పరమేష్, శివ శంకర్, రావూరి ప్రశాంత్, చంద్రబాను నీలం శ్రీనివాస్. గండమాల రోశయ్య స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ.

## నారాయణపురం రైతులపై అక్రమ కేసులు

### ఆరోజు ధర్నాకు వస్తున్నామని ముందే సమాచారం ఇంటలిజెన్స్ అందించాం

### మా గోడు అధికారులకు ప్రజా ప్రతినిధులకు పట్టకనే ఈ కేసులు

### కేసులకు భయపడేది లేదు నారాయణపురం మాజీ ఎంపీటీసీ రవి





**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ( 20-09-25) రోజున కేసముద్రం మండలం నారాయణపురం రైతులు తమ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా రైతులు ఆందోళనకు దిగడం చట్టరీత్యా









నేరమని రైతులపై 238/25, 321, 322 సెలక్షన్స్ క్రింద 36 మంది పై కేసులు నమోదు చేశారు. పై విషయానుసారం నారాయణపురం రైతులు సోమవారం (22-09-25) న మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కు హాజరైనారు. అనంతరం నారాయణపురం మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి మీడియాతో మాట్లాడుతూ... తాము కలెక్టరేట్ ముందు నేషనల్ హైవేపై వాహనాల రాకపోకలను అడ్డుకోలేదు. కలెక్టరేట్ సిబ్బందిపై, పోలీసులపై దురుసుగా ప్రవర్తించలేదు. మా హక్కుల సాధన కోసం గాంధేయ మార్గంలో శాంతియుతంగా నిరసన తెలిపామని చెప్పారు. గత 60 సంవత్సరాల క్రితం నుంచి తమ పూర్వీకులు వ్యవసాయం చేస్తూ వస్తున్నారు. ఈ భూమి తమకు వారసత్వంగా సంక్రమించిన పట్టా భూమి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి తమ పట్టా భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ ఎలాంటి ప్రభుత్వ రాయితీలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 ఏండ్ల పోరాటానికి అక్రమ కేసులా అని ప్రశ్నించారు. కనీసం మహిళా రైతుల పట్ల కనికరం చూపలేదు. 08 మంది మహిళా రైతులపై కేసులు నమోదు చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. ఈ నిరసనలో రైతులతో పాటు మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఉన్నారు.

# గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉన్న..

**ఆ రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కూడా సంక్షేమ పథకాలు అమలులో జాప్యం లేదు..**

**వ్యక్తిని వ్యవస్థను చూసి కాదు అభివృద్ధిని చూసి ఆదరించండి..**

**ఒకే రోజు సుమారు 1.70కోట్ల విలువైన చెక్కుల పంపిణి..**

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 22:

ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచే ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను వింటూ, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని,పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఒకే రోజు దాదాపు రెండు కోట్ల విలువైన పథకాల లబ్ధి వరంగల్ పశ్చిమ ప్రజలకు చేరుకోవడం, కాంగ్రెస్ ప్రభుత్వమే సాధ్యపడింది. పేదల పెళ్లిళ్ల భారం తగ్గించడానికి కల్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్ పథకాలు ఆశీర్వాదం అవుతున్నాయి. వైద్య అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ప్రాణరక్షకంగా నిలుస్తోంది. సొంత ఇల్లు లేని వారి ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు'తో స్వంత గృహం కల నెరవేరుతోంది.

ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే నిదర్శనం అని నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు.ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు కనబడవు. వారు చేసే పని ఒక్కటే అబద్ధపు ప్రచారం. ప్రజల మనసులో అనుమానాలు కలిగించడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్నా, సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పని చేసుకుంటున్నాయి. 20 ఏళ్ల పాలనలో వరంగల్‌ను వెనుకబాటులోకి నెట్టినవారు నేటి బోధకులు కావడం దురదృష్టకరం. స్వరాష్ట్రం పేరుతో స్వలాభం చూసినవారు, పేదల ఆత్మగౌరవం పేరుతో మోసం చేసినవారు నేడు మంచివారమని చెప్పుకోవడం హాస్యాస్పదం. వారిని ప్రజలే గద్దె దింపారు, మళ్లీ గద్దెపైకి రానివ్వరు" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.నేను చేసే ప్రతి పని ప్రజల కోసం. ఎవరి వ్యక్తిగత లాభం కోసం కాదు. ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందడం, ప్రతి యువకుడికి అవకాశాలు రావడం, ప్రతి మహిళ గౌరవంగా జీవించడం %-% ఇవే నా లక్ష్యాలు. ప్రతిపక్ష నాయకులు పేదలను అస్త్రంగా మలచుకుంటే, నేను పేదల ఆత్మీయుడిగా, సహాయకుడిగా ఉంటాను. రాజకీయ లబ్ధి కోసం ఎవ్వరినీ మభ్య పెట్టడం నా పద్ధతి కాదు అని నాయిని రాజేందర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# నైనాల గ్రామంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

**సిపిఎం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్**



తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 22

మండలంలోని నైనాల గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శి గడ్డి అశోక్ కు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన వీధిలో రోడ్డు దెబ్బతిని వర్షం నీరు చేరడంతో ఆ వార్డు ప్రజలు గృహాల్లోకి వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా బతుకమ్మ ఆటస్థలం సిసి చేయాలని, శాశ్వత ప్రతిపాదికన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో సీజనల్ జ్వరాలు వస్తున్నాయని, తక్షణమే బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయాలన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ లో వద్ద ఉన్న ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమవుతుందని తక్షణమే సర్వే నిర్వహించి ఇంటి స్థలం లేని పేదలకు అందించాలన్నారు గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బాణాల యాకన్న, సీనియర్ నాయకులు నరసయ్య, శ్రీనివాస్, గుట్టయ్య, సురేష్, నరసింహాచారి, వెంకన్న, కొమురయ్య, బిక్షం ,ఉపేందర్ ,అనిల్ ,సమ్మయ్య, పుల్లయ్య, వీరస్వామి, బత్తిని వెంకన్న తదితరులు ఉన్నారు.

# వ్యాయామశాల ప్రారంభం ఆరుట్లలో




తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వ్యాయామ శాల (జిమ్)ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీటీసీ చీరాల రమేష్ మండల కో ఆపరేషన్ సభ్యులు ఎండి యూసుఫ్ అలీ ఎండి సలాం తాజా మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ జానీ పాషా కంబాల పెల్లి భాస్కర్ సిపిఎం నాయకులు గోపాల్ ఎక్స్ పి టి సుంకరి యాదయ్య మరియు జిమ్ నిర్వాహకులు ఎండి గలాబ్ జాంగిర్ గఫార్ మరియు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈరోజుల్లో మానవ శరీరానికి శారీరక శ్రమ లేనందున అనేక వ్యాధులు వచ్చి ఆసుపత్రి పాలు అవుతున్నారని యువత 20 సంవత్సరాలు ఉన్న వ్యక్తి 60 సంవత్సరాల వ్యక్తిగా మారుతున్నాడు అందుకే ప్రతి నిత్యం ప్రతి ఒక్కరు రోజుకు ఉదయం సాయంత్రం ఒక గంట పాటు ఎక్ససైజ్చేయడం ఆరోగ్యంగా ఉంటారని పిలుపు ఇచ్చారు అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు యువకులు ప్రజలుతదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులుగా అప్పం సురేందర్ ఎన్నిక

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 22

రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్%ఉ% వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీ సభ్యులుగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మునిపంపుల(తుమ్మబావిగూడెం) గ్రామంకు చెందిన అప్పం సురేందర్ ఎన్నికయ్యారు.21వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్%ఉ% వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలో ఎన్నికైనట్లు తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్%ఉ% వర్కర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తానని రవాణా రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఎం.వి యాక్టు బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైన సురేందర్ కు సీఐటీయు మండల నాయకులు గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేశం అభినందనలు తెలిపారు.



# జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల- అధ్యాపకుల సమావేశం



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి సెప్టెంబర్ 22

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో సోమవారం "తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం" నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటిదగ్గర ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రవర్తన మీద, చదువు మీద జాగ్రత్తగా ఉండేలా కొన్ని సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పైన చదువు పైన కొన్ని విషయాలను అధ్యాపకులకు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి విద్యార్థులు ఏ విధంగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలో చర్చించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మునిపంపుల పి హెచ్ సి లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 22

స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ జాతీయ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం మునిపంపుల పి.హెచ్.సి నందు స్పెషలిస్ట్ వైద్యులచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పేషెంట్స్ కి బీపీ, షుగర్, రక్త, మూత్ర పరీక్షలు, గర్భిణీ స్త్రీ ల పరీక్షలు, గర్భకోశ సంబంధ పరీక్షలు, సాధారణ జబ్బులకు చికిత్సలు, చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందజేశారు. ఈ శిబిరం లో మొత్తం 232 మందికి పరీక్షలు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో గైనకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ అలివేలు , జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ నవీన , పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి శ్రీనివాస్ , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విని కుమార్, పిహెచ్సి సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు, ఆశాలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ను డాక్టర్ సుమన్ కళ్యాణ్, పి ఓ ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి సందర్శించారు.

## వయోధికులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

ఏళ్ల బుచ్చిరెడ్డి




యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 22
వయోధికులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ చైర్మెన్ ఏళ్ల బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తల్లితండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమంపై మండల అవగహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అథిధిగా హాజరై మాట్లాడుతూ వయోధులకు పూర్తిగా ఉచిత వైద్యం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. డెడికేటెడ్ హెల్ప్లైన్ను ఏర్పాటు చేయాలన్నారు. 2019 సవరణ చట్టం ను వెంటనే అమోదింపచేసి, 2007 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు పరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే చార్జీల్లో గతంలో లాగా మినాహాయింపు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థాన చైర్మెన్ ఏళ్ల నాగమణిరెడ్డి, టాస్క్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సయ్య, టాస్క్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ప్రతికంఠ పూర్ణ చంద్రరాజు, మెర్రగుంట వెంకటేశం, నాయకులు కూనూరు సుదర్శన్, జెల్ల శ్రీరాములు, మిర్యాల భాస్కర్, దంతూరి యాదగిరి, బందారపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కు అండగా ఎర్రబెల్లి

తొవ్వ ,పాలకుర్తి ,సెప్టెంబర్ 22:



బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు ,సోమవారం దేవరుప్పుల మండలం లోని కడవెండి గ్రామంలో – మర్రెడ్డి గారు లకావత్ తండా – లావుద్య సోమ్లా, రాములులు ఇటీవలే మరణించిన విషయం తెలుసుకుని ఆయా గ్రామాల వారిగా బాధిత కుటుంబాల ఇండ్లకు వెల్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు మాజీ మంత్రి ఈ కార్యక్రమంలో ఆయా మండల ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల యూత్ %ు% సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు



## సెప్టెంబర్ 24 నుండి 30 వరకు "కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు"విస్తృతంగా జరపండి

-సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి



తొవ్వ ,హన్మకొండ ప్రతినిధి ,సెప్టెంబర్ 22:
సామాజిక విప్లవకారుడు, మహాత్మ జ్యోతిబాపూలే భారతదేశంలో కుల నిర్మూలన ధ్యేయంగా స్థాపించిన "సత్యశోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం"ను పురస్కరించుకొని సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల్లో భాగంగా గ్రామ గ్రామాన సదస్సులు, సభలు, సమావేశాలు, సహా పంక్తి భోజనాలు విస్తృతంగా నిర్వహించాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు.సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం అర్షం అశోక్ జరిగింది. ఈ సందర్భంగా కొత్తపెల్లి రవి మాట్లాడుతూ భారత పాలకవర్గాలు దేశంలో కుల వ్యవస్థను పెంచి పోషించడంతో దళిత, గిరిజన, అట్టడుగు ఆదివాసి వర్గాలపై కుల వివక్షత, కుల అణిచివేత, దాడులు, దౌర్జన్యాలు హత్యలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుభారత ప్రజలను తరతరాలుగా కుల వ్యవస్థ పట్టిపీడిస్తున్నదని, కుల వ్యవస్థను రూపుమాపేందుకు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు జీవితాంతం అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రజలంతా కుల నిర్మూలన భావజాలాన్ని పెంపొందించుకోవాలనికుల ,మతాలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం ప్రజలంతా వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,టి.యు.సి.ఐ. జిల్లా నాయకులు ల్యాదల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు నే అంతిమయాత్ర...

మౌనికను అశ్రు నివాళి ...

ఎంచగూడెం లో జర్నలిస్ట్ పరుశురాం సతీమణి మౌనిక(పల్లవి) అంతిమయాత్రలో పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ లు...

జర్నలిస్ట్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..



తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 27:
బతుకమ్మ ఆడుతూ ఆదివారం రాత్రి ఒక్కసారిగా కుప్పకూలిన మరణించిన మౌనిక, తాను పుట్టిన రోజునే ...విగత జీవిగా భూమితల్లి ఒడిలో కలిసిపోయింది...!! ఈ..విషాద సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం లో జరిగింది.కొత్తగూడ మండల జనంసాక్షి విలేకరి పరుశురాం సతీమణి మౌనిక ఆదివారం సాయంత్రం ఆనందంగా బతుకమ్మను తీసుకుని గ్రామకూడలికి వెల్లి, మహిళలందరితో కలిసి ఆడిపాడుతూ.. అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందింది. హుటాహుటిన ఆసుపత్రికి తరిలించగా అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు . సోమవారం ఆమె అంతిమయాత్ర ఎంచుగూడెం లో జరగగా ఊరంతా విషాదంలో మునిగిపోయుంది. ఎంచుగూడెం లో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మౌనిక మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి కన్నీటినివాళులు అర్పించారు. జర్నలిస్ట్ పరుశురాం కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్ కే సల్మాన్ పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు మహ్మద్ అజ్మీర్, యూనియన్ జిల్లా బాధ్యులు చంద్రబాను, మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్, కొత్తగూడ మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ శర్మ, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్, బిక్షపతి, సుధాకర్, తాటి సుదర్శన్, బైరబోయిన వినయ్, రాజు, ఎక్కా నరేష్ పలువురు సంఘబాధ్యులు, జర్నలిస్ట్ లు ఉన్నారు.




## బతుకమ్మ సంబరాలకు ఆలయాల్లో సరైన సౌకర్యాలు కల్పించాలి...

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్



తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 22:
తెలంగాణలోనే అతిపెద్ద పండుగ ఆడపడుచుల పండుగ మన బతుకమ్మ. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకు నియమా నిష్ఠ లతో ఆడబిడ్డలందరూ ప్రకృతితో మమేకమై జరుపుకునే అరుదైన పండుగ మన బతుకమ్మ.ఆంధ్ర వలస ఆధిపత్య వాదుల పాలనలో నిర్లక్ష్యానికి గురైన మన పండుగ స్వరాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ పాలనలో విశ్వవ్యాప్తమైంది.కానీ నేడు ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ ఆలయాల్లో కనీస సౌకర్యాలు దీప కాంతులు, సౌండ్ సిస్టం లేకుండా పోయాయి. కనీసం ఈ సంవత్సరం బతుకమ్మ చీరలు కూడా ఇయ్యలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని . ప్రభుత్వాన్ని కోరేది తెలంగాణ ఆడబిడ్డల అపురూపమైన పండుగ బతుకమ్మ, ఈ పండుగ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని గుర్తించి పండగ పూర్తయ్యే వరకు మహిళా సోదరీమణులందరికీ ఆలయాల్లో కానీస సౌకర్యాలు కల్పించాలని , సద్దుల రోజున ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ కార్యక్రమం కోసం సరైన సౌకర్యాలు వసతులు కల్పించి, అంగరంగ వైభవంగా చేయాలని డిమాండ్ చేశారు

## ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదని నిరూపించిన గిరిజన బిడ్డ అజ్మీర నరహరి.

తొవ్వ, నర్సింహులపేట, సెప్టెంబర్. 22
మండలంలోని పెద్దనాగారం రెవెన్యూ జగ్గుతండా గ్రామ పంచాయతీకి చెందిన అజ్మీర నరహరి పుట్టుకతోనే అంగవైకల్యుడు అయినప్పటికీ నిరాశ పడకుండా సాటివారితో తక్కువ కాదని గత ఆరు సంవత్సరాల నుండి దివ్యాంగుల విభాగంలో జాతీయస్థాయిలో పారాత్రోబాల్, వాలీబాల్, క్రికెట్, తదితర ఆటలలో తన ప్రతిభను కనబరుస్తూ వస్తున్నాడు. ఇటలీవల పారా త్రో బాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పారాత్రోబాల్ ఉత్తమమైన ప్రతిభను కనబరుస్తూ 8-12-2025 నుండి 10-12-2025 అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ స్టేడియం రత్నపుర శ్రీలంక లో ఆడుటకు ఎంపిక కావడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉత్తమమైన ప్రదర్శన కనబరుస్తానికి ఆర్థికంగా సహకరించాలని కోరుకుంటున్నాడు. అజ్మీర నరహరి ఫోన్:9618035040( గూగుల్ పే ఫోన్ పే).

# శాడిస్ట్ అధికారి మాకొద్దు.

## షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (డి ఎస్ సి డి ఓ) కార్యాలయాన్ని పలు ఉద్యోగ సంఘాల నేతలు ముట్టడి



**యాదాద్రి జిల్లా :భువనగిరి: తొవ్వ ప్రతినిధి :సెప్టెంబర్ 22**

యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (డి ఎస్ సి డి ఓ) కార్యాలయాన్ని పలు ఉద్యోగ సంఘాల నేతలు సోమవారం ముట్టడి చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆగడాలు మితిమీరి పోయాయని, సిబ్బంది పై శాడిజం ప్రదర్శిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తుందని వారు ఆరోపించారు. ఒంటరి మహిళా ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, బూతు మాటలు మాట్లాడం పరపాటిగా మారిందని వారన్నారు. మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మానసిక వేదనకు గురిచేసిన అధికారి తక్షణమే మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పట్ల మర్యాద లేకుండా ప్రవర్తించే సైకో అధికారి మాకొద్దు అంటూ నినాదాలు చేస్తూ , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ముట్టడించారు. తమ సమస్యలు, బాధలు చెప్పుకోవడానికి ఇటీవల జిల్లా కలెక్టర్ ను కలవడానికి వెళ్లిన జిల్లా కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది పట్ల కక్ష సాధింపు వైఖరిని అవలంబిస్తున్న అధికారి కింద మేము పనిచేయలేమంటూ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మరియు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు స్పష్టం చేశారు. అనంతరం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు భగత్ కు మెమోరాండం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎన్జీవో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భగత్, ప్రధాన కార్యదర్శి ఖదీర్, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు మాటూరు అశోక్, వెంకట కృష్ణారెడ్డి, వెంకట రాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శైలజ, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆనంద్, బి.సోనీ జి.ప్రసన్న, రమాదేవి, విశ్వనాథం, అశోక్, నాగ సైదులు, ఇంద్ర, జగదీష్, తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయవర్ధన్, సూపరింటెండెంట్ జ్యోతిర్మయి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల ఆసుపత్రిని ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



**యాదాద్రి జిల్లా :భువనగిరి: తొవ్వ ప్రతినిధి :సెప్టెంబర్ 22**

హనుమాపురంలో కుక్కల ఆసుపత్రిని ఎత్తివేయాలని గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నాగిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ మాట్లాడుతూ భువనగిరి మండలం హనుమపురం గ్రామ పరిధిలో గల సర్వే నెంబరు 28లో కుక్కల ఆస్పత్రిని గ్రామంలో ఎలాంటి సమాచారం లేకుండా గ్రామసభ తీర్మానం లేకుండా గత పాలకులు వారి ఇష్టానుసారంగా మున్సిపాలిటీ అధికారులకు గ్రామ ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ఇవ్వడం జరిగింది .అధికారులు కుక్కలకు సంబంధించిన ఆసుపత్రిని నిర్మించడం వలన కుక్కలను ఆపరేషన్ పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లో గల కుక్కలను పట్టుకొచ్చి వాటికి ఆపరేషన్ చేసిన తర్వాత ఇక్కడే విడిచిపెట్టడం ద్వారా గ్రామంలో వందలాది కుక్కలు సంచరిస్తూ గ్రామ ప్రజలపై గొర్రెల పై దాడులు చేస్తున్నాయని కొన్ని కుక్కలు ఆ ప్రాంతంలోని చనిపోవడం వల్ల ఆ ప్రాంతమంతా కూడా తీవ్ర దుర్వాసనతో నిండిపోయి దగ్గరలో ఉన్న స్మశాన వాటికకు, మల్లన్న గుడికి ,ఎల్లమ్మ గుడికి ,కాటమయ్య గుడికి, ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు ,వ్యవసాయ పొలాలకు వెళ్లలేని పరిస్థితిలో గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది దొంగతనాలకు పాల్పడ్డారని గతంలో 30కి పైగా గొర్రెలను ఎత్తుకెళ్లడం జరిగిందని, వారిని సీసీ కెమెరాల ద్వారా పట్టుకోవడం ద్వారా ఆ వ్యక్తులు ఆసుపత్రికి సంబంధించిన సిబ్బందిగా నిర్ధారణయి ఆ వ్యక్తులను అరెస్టు చేసి వారి ఆటోను సీజ్ చేయడం గతంలో జరిగిందన్నారు. కావున ఇలాంటి ఆస్పత్రి ప్రమాదకరంగా మారినందున వెంటనే ఆసుపత్రిని ఎత్తివేసి గ్రామ ప్రజలను కాపాడాలని అదేవిధంగా గొర్రెల కాపలాదారులకు న్యాయం చేయాలని దొంగతనాలకు పాల్పడిన సిబ్బంది సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇట్టి కుక్కల ఆసుపత్రిని జనావాసాలకు దూరంగా ఇతర ప్రాంతంలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హనుమగంటి సత్యనారాయణ, నాగపురి కృష్ణ, పన్నాల అనంతరెడ్డి ,ఎడ్ల నారాయణరెడ్డి ఎర్రబోయిన నర్సింగరావు , తోటకూరి వెంకటేశు ,గజ్జి నరేష్ ,దయ్యాల మల్లేష్, ఎర్రబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు కై ఉద్యమిస్తాం.. లాయర్స్ పోరం అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి




**తొవ్వ,సెప్టెంబర్ 22. భువనగిరి:**

భువనగిరి జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రధాన కోర్టు ఆవరణలో భువనగిరి అడ్వకేట్స్ బార్అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ మరియు సీనియర్ న్యాయవాదుల తో కలిసి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్స్ తిరుగుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పటు కోసమై ఉద్యమించాలని చైతన్య పరుస్తున్నాం న్యాయవాదులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలురక్షణ చట్టాలు ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తాం రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేసే వారిని ఎన్నుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వెంకటయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు జూకంటి రవీందర్ సీనియర్ న్యాయవాదులు రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, చేకూరి ఐలయ్య, ఏరా రేణుక, నరహరి, మహేందర్, వెంకటయ్య, జూనియర్ న్యాయవాదులు బాలరాజ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ పోలీస్ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి




**తొవ్వ సంస్థాన్ నారాయణపూర్ ,సెప్టెంబర్ 22:**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోమవారం వావిల్లపల్లి గ్రామంలో నిర్వహించిన Anti-Drugs Awareness PrograMఎ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాన్ నారాయణపూర్ మండల మీడియా కన్వీనర్ "శ్రీరాముల రవి" పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో "యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువులో, జీవితంలో ముందుకు సాగేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుంది అని తెలిపారు.డ్రగ్స్‌కు NO అని ప్రతి ఒక్కరూ చెప్పాలి అని, ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ ముందుకు రావాలి. కుటుంబం,సమాజం,దేశం అభివృద్ధి కోసం యువశక్తిని సక్రమంగా వినియోగించుకోవాలి అని తెలిపారు.డ్రగ్స్ నిర్మూలనలో నేను కూడా భాగస్వామిని అవుతాను" అని తెలిపారు.

# నారాయపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్

# ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి

## మృతులకు 40 లక్షలు రివార్డ్



**తొవ్వ భద్రాద్రికొత్తగూడెం ,సెప్టెంబర్ 22:**



మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు దాదా, మరో మావోయిస్టు కాదరి సత్యనారాయణ అలియాస్ కోస దాదా మరణించినట్లు నారాయణ్‌పూర్ పోలీసులు ధ్రువీకరించారు. వీరిద్దరి స్వస్థలం కరీంనగర్ జిల్లా అని గుర్తించారు. రామచంద్రారెడ్డి వయసు 63 సంవత్సరాలు కాగా, సత్యనారాయణ రెడ్డి వయసు 67 సంవత్సరాలు అని వెల్లడించారు. వీరిద్దరి తలలపై రూ.40 లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు తెలిపారు.నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని కచ్చితమైన సమాచారం అందుకున్న డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో అడవుల్లో తారసపడిన మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. బలగాలు ఎదురుకాల్పులు జరపడంతో ఇద్దరు మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి పోలీసులు ఒక ఏకే-47 తుపాకీ, ఒక ఇన్సాస్ రైఫిల్, ఒక గ్రనేడ్ లాంచర్ సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలంలో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.గత కొద్ది రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్లు ముమ్మరమయ్యాయి. మావోయిస్టులు లొంగిపోవడం లేదా ఏరివేత అనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాదిలో పలు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో పలువురు కీలక మావోయిస్టు అగ్రనేతలు మృతి చెందారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లలో కూడా పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోయారు. ఈ తాజా ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలిందని భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

